ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

కోరుట్ల రూరల్: సంగెంలో పడిపూజ చేస్తున్న స్వాములు

మేడిపల్లి: లింగంపేటలో శ్రీఅయ్యప్ప స్వామికి అభిషేకం చేస్తున్న స్వాములు

కోరుట్ల రూరల్, డిసెంబర్ 10: సంగెం గ్రామ శివారులో గల శ్రీ సంగమేశ్వర ఆలయ ఆవరణలో అయ్యప్ప మహాపడిపూజ ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఫల పంచామృతాభిషేకాలు చేసి పదునెట్టంబడి జ్యోతులను వెలిగించారు. ఆలయ ఆవరణ అయ్యప్ప శరణఘూషతో మార్మోగింది. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ గౌరవాధ్యక్షుడు చిద్రాల నారాయణ గురుస్వామి, అయ్యప్ప స్వాములు సుధవేని భూమయ్య, అంబటి శ్రీనివాస్, ఆర్ లక్ష్మీనారాయణ, గడ్డం మధు, దగ్గుల నర్సయ్య, తోట రాజు, నీలి శ్రీనివాస్, క్యాతం వెంకయ్య, గట్ల ఆనంద్, అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లింగంపేటలో అయ్యప్పస్వామి జాతర

మేడిపల్లి, డిసెంబర్ 10: భీమారం మండలం లింగంపేట గ్రామంలో ఆదివారం శ్రీ అయ్యప్పస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, ఉప సర్పంచ్ ఎల్లాల గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ పుప్పాల కొమురయ్య, యూత్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

మేడిపల్లి, డిసెంబర్ 10: వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆది శ్రీనివాస్‌ను ఆదివారం మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్గం గంగరాజం, మార్గం నర్సారెడ్డి, బొమ్మెన ప్రశాంత్, చెక్కపెల్లి సంజీవ్, ఉరుమడ్ల లక్ష్మణ్, నీరటి మల్లేశం, దాసరి గణేశ్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఆర్థిక సహాయం అందజేస్తున్న నరేశ్‌రెడ్డి

మేడిపల్లి, డిసెంబర్ 10: భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన ఆర్మూర్ సునీత కుమారుడికి రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి ఆదివారం హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని రూ.5వేలు ఆర్థిక సహాయం చేశాడు. అదే గ్రామానికి చెందిన కొత్తపెల్లి తిమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం చేశాడురు. అలాగే రాగుల లస్మవ్వ అనారోగ్యంతో కోరుట్ల న్యూ లైఫ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా పరామర్శించారు. ఆయన వెంట నాయకులు తేలు నరేశ్, తేలు లక్ష్మీనర్సయ్య (భాష), ఎనుగంటి హరీశ్, బొమ్మ నరేశ్ పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకంలోనే భాగంగానే రేచపల్లికి బస్సు

సారంగాపూర్, డిసెంబర్ 10: రేచపల్లి గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బస్సు సౌకర్యంలో భాగంగానే బస్సు వచ్చిందని, ఎవరో బస్సును బంద్ చేస్తే తాము మళ్లీ పునరుద్ధరించినట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రేచపల్లి గ్రామానికి అంతకుముందు ఆర్టీసీ బస్సు వస్తుండేదని, బస్సుకు తమకు టార్గెట్ రావడం లేదని ఆర్టీసీ అధికారులే బంద్ చేశారన్నారు. ఇప్పుడు గ్రామానికి మళ్లీ బస్సు వస్తే దానిని మేమే బస్సు తీసుకువచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

మాట్లాడుతున్న టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్

టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్

ధర్మపురి, డిసెంబర్ 10: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను ఎలాంటి అడ్డంకులు లేకుండా అమలు జరిగేలా చొరవ చూపాలని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కావలి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కటుకం రమేశ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పట్టణంలోని కర్నె అక్కెపెల్లి కల్యాణ మండపంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ సమావే శం నిర్వహించారు. ఈ సమావేశానికి 33 జిల్లాల అధ్యక్ష, కార్యదుర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదట తెలంగాణ ప్రభుత్వ నూతన సీఎం, మంత్రి వర్గానికి టీఆర్‌టీఎఫ్ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ టీఆర్టీఎఫ్ ఆకాంక్ష అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సుబ్బారెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తుంగూరు సురేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గజభీంకార్ గోవర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయానందరావు, రాష్ట్ర కార్యదర్శి రణధీర్, రాష్ట్ర కౌన్సిలర్ దాసరి భీమన్న, మండలాధ్యక్షుడు బండారి సతీశ్, ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, సంతోష్, భూంరెడ్డి, శ్రీకాంత్, రాజేశ్, రమేశ్ తదితరులున్నారు.

ఘనంగా కార్తీక వనభోజనాలు

వన భోజనాలు చేస్తున్న అనువంశీక కుటుంబాల బ్రాహ్మణులు

వేములవాడ టౌన్, డిసెంబర్ 9: పట్టణంలోని బ్రాహ్మణ అనువంశీక కుటుంబాల వారందరూ ఆదివారం జవహర్‌లాల్‌నెహ్రూ బీఈడీ కళాశాల ప్రాంగణంలో కార్తీక వన భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో ఉసిరిక చెట్టు సమీపంలో కార్తీక దామోదరుడిని పూజించి అక్కడే వనభోజన సమారాధనలో పాల్గొనడం ఎంతో పుణ్య ప్రదమైనదని వనభోజన నిర్వాహకుడు ఈశ్వరగారి నరహరిశర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై, మాట్లాడారు. అనువంశీక కుటుంబాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యేను అనువంశీక కుటుంబాల బ్రాహ్మణులు సత్కరించారు. ఇక్కడ ఈశ్వరగారి రమణ, మామిడిపెల్లి కృష్ణమూర్తి, గర్మకుర్తి వెంకటేశ్వర్లు, మధు, ప్రవీ ణ్, మహేశ్, మహేందర్ తదితరులు ఉన్నారు.

అంబారిపేటలో బోనాలతో వెళ్తున్న మహిళలు

ఘనంగా కంకాలమ్మ దేవీ జాతర

కథలాపూర్, డిసెంబర్ 10 : అంబారిపేట గ్రామంలో ఆదివారం శ్రీ కేతేశ్వరస్వామి – కంకాలమ్మ దేవి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో గ్రామం నుంచి ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని ప్రదక్షణలు చేశారు. అనంతరం నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపు శ్రీనివాస్, ఎంపీటీసీ వేముల గంగారాజం, ఆలయ కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాస వనమాస భోజనాలు

వన భోజనాలకు తరలిన కోరుట్ల వినాయక కిట్టీ పార్టీ సభ్యులు

కోరుట్ల, డిసెంబర్ 10: పట్టణంలోని వినాయక కిట్టీ పార్టీ సభ్యులు ఆదివారం కార్తీక వనమాస భోజనాలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కథలాపూర్ మండలంలోని అంబారిపేట గ్రామంలోని వేంకటేశ్వరాలయంలో పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతంలో కార్తీక మాస వన భోజనాలు చేసి ఉల్లాసంగా గడిపారు. ఇక్కడ కిట్టీ పార్టీ సభ్యులు, వైశ్య సంఘం ప్రతినిదులు మహేశ్, రాము, రమేశ్ ఉన్నారు.

మేరు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మేరు సంఘం సభ్యులు

జగిత్యాల, డిసెంబర్ 10: జిల్లా కేంద్రంలోని ద్రోణ కాలేజీలో మేరు సంఘం జిల్లా కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఎన్నికల కన్వీనర్ రాగిళ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాపర్తి వినోద్, ప్రధాన కార్యదర్శులుగా రామగిరి రమేశ్, మంతెన శ్రీనివాస్, గట్ల ఆనంద్ కోశాధికారిగా రాపర్తి నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీరామ్ రాజు, మాడిశెట్టి వినోద్, నిర్వాహక కార్యదర్శులుగా గట్ల శ్రీనివాస్, కర్నె సంతోష్, కొత్తకొండ శ్రీనివాస్, సంఘ నర్సయ్య, దీకొండ స్వామి, గట్ల నారాయణ స్వామి, వెన్న శేఖర్, రాయిళ్ల ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై సన్మానించారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

పద్మశాలీ సేవా సంఘం కార్యవర్గం

పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

ధర్మపురి, డిసెంబర్ 10: రాజారం గ్రామ పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం మండలాధ్యక్షుడు మచ్చ సత్యం ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షుడిగా సింగం సత్యం, ఉపాధ్యక్షుడిగా మచ్చ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా బైరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శిగా పేరవేని రాకేశ్, కోశాధికారిగా మచ్చ మల్లేశం, ప్రధాన సలహాదారుగా నారాయణ, పోచమల్లు, కమిటీ సభ్యులుగా మచ్చ రమేశ్, మచ్చ శ్రీనివాస్, సంతోష్, సత్తవ్వ, సమత ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అల్లె మురళి, గంగాధర్, నరేశ్, రమేశ్, లక్ష్మీపతి, నర్సవ్వ, హన్మాండ్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.